# DSC - 2002

## SECONDARY GRADE TEACHERS

PREVIOUS PAPER

### PART – A

### MATHEMATICS METHODOLOGY

**1.** ప్రాథమిక స్థాయిలో వైయక్తిక భేదాలకు అనుగుణంగా అభ్యసనానికి తోడ్పడేది-

1) అనుబంధ వాచకం  2) పాఠ్యపుస్తకం
3) దృశ్య శ్రవణ ఉపకరణం  4) స్వయం అభ్యసన దీపిక

**2.** రెండు వస్తువుల మధ్య ఉండే సామాన్య లక్షణాలను వివేచనతో వివరించే భావనాభివృద్ధి స్థాయి-

1) గుర్తించే స్థాయి  2) వర్గీకరించే స్థాయి  3) మూర్త స్థాయి  4) నియత స్థాయి

**3.** విద్యార్థుల్లో వైజ్ఞానిక వైఖరులు పెంపొందించడానికి ఎక్కువగా ఉపయోగపడే బోధనోపకరణం-

1) బులెటిన్ బోర్డు  2) ఫ్లానల్ బోర్డు  3) జియో బోర్డు  4) నల్లబల్ల

**4.** పౌనఃపున్య రేఖాచిత్రాలు గీయడంలో నైపుణ్యం పొందడానికి విద్యార్థులకు ఇవ్వాల్సిన కృత్యం ఏది?

1) సేకరించిన రేఖా చిత్రాలను తరగతి గదిలో ప్రదర్శించమనడం
2) తరగతిలోని విద్యార్థుల ఎత్తు, బరువుల దత్తాంశాన్ని సేకరించి పౌనఃపున్య సోపాన చిత్రాలు గీయమనడం
3) రేఖా చిత్రాలు సేకరించడంలో విద్యార్థుల మధ్య పోటీ నిర్వహించడం
4) దినపత్రికల నుంచి వివిధ అంశాలకు సంబంధించిన రేఖాచిత్రాలను సేకరించి వ్యాఖ్యానించమనడం

**5.** $(a + b)^2 = a^2 + 2\,ab + b^2$ అనే సర్వసమీకరణ సూత్రాన్ని ఆవిష్కరించడానికి ఉపయోగించాల్సిన బోధనా పద్ధతి-

1) ప్రకల్పనా పద్ధతి  2) నిగమన పద్ధతి
3) సమస్యా పరిష్కార పద్ధతి  4) ఆగమన పద్ధతి

**6.** నిర్మాణాత్మక మూల్యాంకనంలో విరివిగా ఉపయోగించే మూల్యాంకన సాధనం-

1) శోధన సూచిక  2) దినచర్య పుస్తకం  3) మౌఖిక పరీక్ష  4) ప్రజ్ఞా నికష

**7.** గణిత పేటిక సామగ్రిలో దీర్ఘ చతురస్రానికి నమూనాగా ఉపయోగించేది-

1) డామినోలు  2) ఘనాకారపు కడ్డీలు  3) పూసల చట్రం  4) భిన్నాల చట్రం

**8.** 'ఎలిమెంట్స్' గ్రంథాన్ని రచించిన గణిత శాస్త్రజ్ఞుడు ఎవరు?

1) హెరాన్  2) హిప్పోక్రటస్  3) అపోలోనియస్  4) యూక్లిడ్

**9.** 'ఫలితాలను సరిచూడటం' ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?

1) అవగాహన  2) జ్ఞానం  3) కౌశలం  4) వినియోగం

**10.** విజ్ఞానయాత్ర నిర్వహణలో విద్యార్థులకు వివిధ బాధ్యతలను నిర్ణయించడం అనేది ప్రకల్పనా పద్ధతిలోని ఏ దశను సూచిస్తుంది?

1) పథక నిర్మాణం  2) అమలు పరచడం
3) మూల్యాంకనం  4) పరిస్థితిని కల్పించడం

**11.** గణిత విద్యా ప్రణాళిక ఏర్పాటులో ఏక కేంద్ర పద్ధతి ప్రయోజనం ఏమిటి?

1) ఏదైనా విషయాన్ని గురించి తరగతిలోనే సంపూర్ణజ్ఞానాన్ని పొందుతారు
2) జ్ఞానార్జనలో తార్కికక్రమం ఉంటుంది
3) విద్యార్థుల్లో తార్కిక ఆలోచనలు, హేతువాదం అభివృద్ధి చెందుతాయి
4) తరగతిలో నేర్చుకున్న విషయం పై తరగతిలో నేర్చుకునే అంశానికి ప్రేరణగా ఉంటుంది

**12.** గణితశాస్త్ర బోధన విలువల వర్గీకరణలో గణితాన్ని ఒక చింతనా సరళిగా పేర్కొన్న గణిత శాస్త్రవేత్త ఎవరు?

1) యూక్లిడ్  2) బ్రెస్లిచ్  3) మున్రోక్  4) యంగ్

www.eenadupratibha.net

## PART – B

## SCIENCE CONTENT

**13.** బ్రహ్మజెముడు, నాగజెముడు మొక్కల్లో ముళ్లు-

1) మార్పు చెందిన పత్ర కక్ష మొగ్గలు    2) మార్పు చెందిన కాండాలు
3) మార్పు చెందిన శిఖరాగ్ర మొగ్గలు    4) మార్పు చెందిన ఆకులు

**14.** చేనేతలో అడ్డుదారాన్ని నేయడానికి ఉపయోగించేది-

1) షటిల్‌కాక్    2) పడుగు దారాలు    3) రోలర్    4) షటిల్ పేక

**15.** తుషారాలు ఏర్పడాలంటే గాలి, ఉష్ణోగ్రత నీటి తుషారం కంటే-

1) ఎక్కువగా ఉండకూడదు, సమానంగా ఉండాలి    2) ఎక్కువగా ఉండాలి
3) నెమ్మదిగా పెరగాలి    4) తక్కువగా ఉండాలి

**16.** శరీరంలో ఎన్నో సూక్ష్మరంధ్రాలు ఉన్న జీవులను కలిగిన వర్గం ఏది?

1) మొలస్కా    2) ప్రోటోజోవా    3) సీలెంటరేట    4) పోరిఫెరా

**17.** నక్షత్రాలు కాంతిని అన్నిదిశలకు వెలువరచాలంటే వాటిలో ఉండాల్సిన ఉష్ణోగ్రత-

1) 10 మిలియన్ డిగ్రీల ఫారన్‌హీట్    2) 5 మిలియన్ డిగ్రీల సెంటీగ్రేడ్
3) 5 మిలియన్ డిగ్రీల ఫారన్‌హీట్    4) 10 మిలియన్ డిగ్రీల సెంటీగ్రేడ్

**18.** సాధారణ ఫారన్‌హీట్ ఉష్ణమాపకంలో ఉండే విభాగాల సంఖ్య ఎంత?

1) 150    2) 180    3) 212    4) 120

**19.** చేతి గడియారాల్లో లోలకానికి బదులుగా ఉండేది-

1) మెయిన్ స్ప్రింగ్    2) హెయిర్ స్ప్రింగ్    3) ఎస్కేప్ వీల్    4) బ్యాలన్స్ వీల్

**20.** సాధారణంగా ఊపిరితిత్తుల నుంచి వచ్చే గాలిలో కార్బన్‌డైఆక్సైడ్ శాతం ఎంత?

1) 4.4    2) 79    3) 0.03    4) 16

**21.** కుడి కర్ణిక, కుడి జఠరికల మధ్య ఉండే కవాటం-

1) అర్ధ చంద్రాకార కవాటం    2) ద్విపత్ర కవాటం    3) ఏకపత్ర కవాటం    4) త్రిపత్ర కవాటం

**22.** నీటిలో మునిగి, వేర్లు నేలలో పాతుకుని ఉండే మొక్క ఏది?

1) వాలిస్ నేరియా    2) అంతర తామర    3) గుర్రపు డెక్క    4) వేండ

**23.** కిందివాటిలో గుడ్లను పెట్టే క్షీరదం ఏది?

1) ఎలుక    2) కంగారు    3) ఒరాంగుటాన్    4) ఎకిడ్నా

**24.** పరాగనాళంలోని రెండో పురుష కేంద్రకం, వ్యవస్థిత కేంద్రకంతో కలిస్తే ఏర్పడేది-

1) అంకురచ్ఛదం    2) సంయుక్త బీజం    3) ఫలం    4) పిండం

**25.** ఆరోగ్యవంతమైన వృద్ధుల్లో ఒక నిమిషానికి జరిగే హృదయ స్పందనలు-

1) 70 నుంచి 80    2) 60 నుంచి 80    3) 130 నుంచి 140    4) 60 నుంచి 70

**26.** సాధారణంగా ఒక క్యూబిక్ మిల్లీమీటరు మానవరక్తంలో ఉండే ఎర్రరక్త కణాల సంఖ్య ఎంత?

1) 5.5 నుంచి 6.5 మిలియన్లు    2) 1.5 నుంచి 2.5 మిలియన్లు
3) 6.5 నుంచి 7.5 మిలియన్లు    4) 4.5 నుంచి 5.5 మిలియన్లు

**27.** కింది పటం విసర్జక వ్యవస్థకు సంబంధించిన భాగం. దీని పేరు-

1) మూత్రకేశ నాళం (Nephron)
2) మూత్రపిండం (Kidney)
3) మూత్రకోశం (Urinary bladder)
4) మూత్రనాళం (Ureter)



www.eenadupratibha.net

**28.** 1994లో విజయవంతంగా ప్రయోగించిన భారతీయ ఉపగ్రహ వాహక నౌక ఏది?

1) ఇన్‌సాట్ – 1బి  2) పియస్ఎల్‌విడి – 2  3) భాస్కర – 2  4) ఆర్యభట్ట

**29.** పొటాషియం నైట్రేట్‌ను వేడిచేస్తే ఏ వాయువు వెలువడుతుంది?

1) Ne  2) $O_2$  3) $H_2$  4) $CO_2$

**30.** పిత్తాశయం నుంచి పైత్యరసం దేనిలోకి విడుదలవుతుంది?

1) ఆంత్రమూలం  2) కాలేయం  3) జీర్ణాశయం  4) ఆహారవాహిక

**31.** సూర్యుడికి, భూమికి మధ్య ఉన్న సగటు దూరం ఎంత?

1) 149,000,000 కి.మీ.  2) 149,598,500 కి.మీ.  3) 149,593,300 కి.మీ.  3) 149,895,500 కి.మీ.

**32.** వాలుతలం ఎత్తు తగ్గినప్పుడు ఉపయోగించే బలం-

1) నెమ్మదిగా పెరుగుతుంది  2) తగ్గుతుంది  3) త్వరగా పెరుగుతుంది  4) పెరుగుతుంది

**33.** కలుపు మొక్కలను తొలగించడానికి, దున్నిన నేలను చదును చేయడానికి ఏ పరికరాన్ని ఉపయోగిస్తారు?

1) గొర్రు  2) నాగలి  3) మడ్ల గొర్రు  4) కర్రదుంగ

**34.**  ఈ గుర్తును దేనికి సంకేతంగా ఉపయోగిస్తారు?

1) రియోస్టాట్  2) విద్యుత్ నిరోధం  3) అమ్మీటర్  4) వోల్టుమీటర్

**35.** రెండు ధ్వనులను మనిషి వినాలంటే, ఆ రెండు ధ్వనుల మధ్య ఉండాల్సిన కాల వ్యవధి ఎంత?

1) $\frac{1}{15}$ సెకను  2) $\frac{1}{20}$ సెకను  3) $\frac{1}{25}$ సెకను  4) $\frac{1}{50}$ సెకను

**36.** తాత్కాలిక కఠినత్వం ఉండే నీటిని మరిగించినప్పుడు ఏర్పడే పదార్థాలు

1) $Ca(OH)_2 + H_2O + CO_2$  2) $CaCO_3H_2O + CO_2$

3) $CaCO_3 + Ca(OH)_2$  4) $CaO + H_2O$

**37.** ఉష్ణ అయనీకరణ సిద్ధాంతాన్ని ఎవరు ప్రతిపాదించారు?

1) పి.సి.రాయ్  2) సి.వి.రామన్  3) స్వామినాథన్  4) మేఘనాథ్ సాహా

**38.** ఒక కిలోగ్రామ్ మీటరుకు సమానమైన జౌల్స్-

1) 8.9 జౌల్స్  2) 9.8 జౌల్స్  3) 7.8 జౌల్స్  4) 5.9 జౌల్స్

**39.** 'రేయాన్' పోగులను దేని నుంచి తయారు చేస్తారు?

1) సుక్రోజ్  2) ఫ్రక్టోజ్  3) గ్లూకోజ్  4) విస్కోజ్

**40.** మనం వంగడానికి, తిరిగి లేవడానికి అనుగుణంగా ఉండే కీళ్లు ఏవి?

1) జారెడు కీళ్లు  2) కదలని కీళ్లు  3) బంతిగిన్నె కీళ్లు  4) మడతబందు కీల్లు

## PART – C

## GENERAL KNOWLEDGE

**41.** 'అసాధ్యం' మూర్ఖుల నిఘంటువులో మాత్రమే కనిపించే పదం ("Impossibility", a word only to be found in the dictionary of fools) అని ఎవరు అన్నారు?

1) ఫ్రాంక్లిన్ రూస్‌వెల్ట్  2) జాన్ ఎఫ్.కెనడీ  3) నెపోలియన్ బోనపార్టె  4) అడాల్ఫ్ హిట్లర్

**42.** ప్రపంచంలో అతిపెద్ద నగరం ఏది?

1) టోక్యో  2) న్యూయార్క్  3) వెన్‌చువాన్  4) మౌంట్ ఈసా

**43.** మాలే (Malay) భాషను ఏ దేశ ప్రజలు ఎక్కువగా మాట్లాడతారు?

1) హంగేరి  2) ఇండోనేషియా  3) మయన్మార్  4) మడగాస్కర్

**44.** మాన చిత్రాల (Maps)లో నూనె బావిని గుర్తించడానికి ఏ సాంకేతిక చిహ్నాన్ని ఉపయోగిస్తారు?

1)  2)  3)  4) 

**45.** బద్రినాథ్ పట్టణం ఏ రాష్ట్రంలో ఉంది?

1) ఉత్తరాంచల్ 2) జార్ఖండ్ 3) ఉత్తర ప్రదేశ్ 4) జమ్ము కాశ్మీర్

**46.**  ఈ చిత్రంలోని వ్యక్తి ఎవరు?

1) దీపా మెహతా 2) జంపా లాహిరి 3) మేధాపాట్కర్ 4) అరుంధతీ రాయ్

**47.** 'వెనిస్ ఫిల్మ్ ఫెస్టివల్' అవార్డును అందుకున్న మీరానాయర్ చిత్రం ఏది?

1) మాన్‌సూన్ క్లైమేట్ 2) మాన్‌సూన్ వెడ్డింగ్ 3) మాన్‌సూన్ నైట్ 4) మాన్‌సూన్ బెల్స్

**48.** భూమిపై అతితక్కువ ఉష్ణోగ్రత నమోదైన ప్రదేశం-

1) నార్తిస్ స్టేషన్ 2) స్నాగ్ 3) వాస్‌టాక్ స్టేషన్ 4) అయిమెకాన్

**49.** ఢిల్లీ నుంచి అమృత్‌సర్ వద్ద ఉన్న పాకిస్థాన్ బార్డర్ వరకు ఉండే నేషనల్ హైవే నెంబరు-

1) 2 2) 4 3) 1 4) 3

**50.** భారతదేశంలోని రెండు కాగిత ద్రవ్య ముద్రణశాలల్లో ఒకటైన 'కరెన్సీ నోట్ ప్రెస్' ఎక్కడ ఉంది?

1) మధ్యప్రదేశ్ 2) నాసిక్ 3) కోల్‌కతా 4) హైదరాబాద్

**51.** బీహార్‌లోని 'బరౌనీ' దేనికి ప్రసిద్ధి చెందింది?

1) చమురుశుద్ధి కర్మాగారం 2) రాగి సముదాయం 3) ఉక్కు కర్మాగారం 4) బొగ్గు గనులు

**52.** టెస్ట్ క్రికెట్‌లో బౌలింగ్‌లో హ్యాట్రిక్‌ను సాధించిన మొదటి భారతీయుడు ఎవరు?

1) కపిల్‌దేవ్ 2) హర్భజన్ సింగ్ 3) అనిల్‌కుంబ్లే 4) శ్రీనాథ్

**53.** కల్పకంలోని అణుశక్తి పరిశోధన విభాగం పేరు-

1) సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ 2) బాబా అటామిక్ రిసెర్చ్
3) వేరియబుల్ ఎనర్జీ సైక్లోట్రాన్ సెంటర్ 4) ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రిసెర్చ్

**54.** భారతదేశంలో మొదటి రేడియో ప్రసారం ఏ నగరం నుంచి ప్రారంభమైంది?

1) ఢిల్లీ 2) సూరత్ 3) మద్రాస్ 4) ముంబయి

**55.** పాల ఉత్పత్తిలో ప్రస్తుతం ఏ దేశం ప్రథమ స్థానంలో ఉంది?

1) ఆస్ట్రేలియా 2) బ్రెజిల్ 3) భారతదేశం 4) న్యూజిలాండ్

**56.** 1993లో కేంద్ర ప్రభుత్వం 'ప్రైమ్ మినిస్టర్స్ రోజ్‌గార్ యోజన'ను ఎవరికోసం ప్రారంభించింది?

1) చదువుకున్న నిరుద్యోగులకు 2) రైతులకు
3) దారిద్ర్యరేఖ దిగువన ఉన్న వారికి 4) నిరక్షరాస్యులకు

**57.** గాంధీ శాంతి బహుమతిని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

1) 1993 2) 1991 3) 1994 4) 1992

**58.** పోటా (POTA) అంటే ఏమిటి?

1) ప్రివెన్షన్ ఆఫ్ టెర్రరిజమ్ యాక్ట్ 2) ప్రివెన్షన్ ఆఫ్ టెర్రరిస్ట్ ఏజన్సీస్
3) ప్రివెంటింగ్ ఓవర్‌సీస్ టెర్రరిస్ట్ యాక్ట్ 4) ప్రివెన్షన్ ఆఫ్ టెర్రరిస్ట్ అసోసియేషన్స్

www.eenadupratibha.net

59. 'బులంద్ దర్వాజా' ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ 3) అయోధ్య 4) ఆగ్రా

60. యు.ఎస్.ఎ. జాతీయ చిహ్నం ఏది?
1) సింహం 2) గోల్డెన్ రాడ్ 3) సిడార్ చెట్టు 4) గులాబీ

61. రాజ్యాంగ సవరణ కమిటీ తమ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వానికి ఏనెలలో సమర్పించింది?
1) ఫిబ్రవరి, 2002 2) మార్చి, 2002 3) మే, 2002 4) ఏప్రిల్, 2002

62. జాతీయ విద్యాశిక్షణ పరిశోధన మండలి ముద్రించిన కింది ఏ రెండు విషయాల పాఠ్యపుస్తకాలు తప్ప మిగతా అన్ని విషయాల పాఠ్యపుస్తకాల ప్రచురణ, అమ్మకానికి సుప్రీంకోర్టు మార్చి 2002లో అనుమతి ఇచ్చింది?
1) గణిత శాస్త్రం, హిందీ 2) సామాన్య శాస్త్రాలు, హిందీ
3) రసాయన శాస్త్రం, హిందీ 4) సాంఘిక శాస్త్రాలు, హిందీ

63. 'బోలు – ది గార్డ్' (Bholu – The Guard)ను ఏప్రిల్‌లో ఏ సంస్థ గుర్తుగా ఎన్నుకున్నారు?
1) రైల్వేస్ 2) ఎయిర్‌వేస్ 3) వాటర్‌వేస్ 4) రోడ్‌వేస్

64. భారతదేశ ప్రస్తుత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఎవరు?
1) వి.కె.శుంగ్లు 2) అశోక్ అగర్వాల్ 3) వి.ఎన్.కౌల్ 4) సోలీ సొరబ్జీ

65. ఇంద్రుడి వజ్రాయుధాన్ని ఏ సైనిక పతకంపై ముద్రించారు?
1) వీర్ చక్ర 2) అశోక చక్ర 3) పరమ్‌వీర్ చక్ర 4) మహావీర్ చక్ర

66. భారతదేశానికి చెందిన దేశీయ క్షిపణి ధనుష్-
1) నౌక నుంచి నౌకకు ప్రయోగించబడుతుంది 2) నౌక నుంచి ఆకాశానికి ప్రయోగించబడుతుంది
3) ఆకాశం నుంచి ఆకాశానికి ప్రయోగించబడుతుంది 4) నేల నుంచి ఆకాశానికి ప్రయోగించబడుతుంది

67. నార్త్ ఈస్టరన్ రైల్వే ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) మాలెగావ్ 2) ముంబయి 3) గోరక్‌పూర్ 4) కోల్‌కతా

68. జె.ఎస్.రాజ్‌పుట్ ప్రస్తుతం ఏ సంస్థ ఛైర్మన్?
1) ఎన్ఐఈపీఏ (NIEPA) 2) ఎన్‌సీటీఈ (NCTE)
3) ఎన్ఐఎమ్‌హెచ్ (NIMH) 4) ఎన్‌సీఈఆర్‌టీ (NCERT)

69. 2008లో ఒలంపిక్ గేమ్స్ ఏ నగరంలో జరగనున్నాయి?
1) సిడ్నీ 2) ఏథెన్స్ 3) అట్లాంటా 4) బీజింగ్

70. 'వందేమాతరం'ను ఏ భాషలో రచించారు?
1) హిందీ 2) సంస్కృతం 3) తెలుగు 4) బెంగాలీ

71. 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీల అక్షరాస్యత శాతం ఎంత?
1) 54.16 2) 51.17 3) 61.11 4) 70.85

72. సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
1) ఎస్.ఎస్.ఎమ్.ఖాద్రీ 2) ఎస్.పి.బరూచ 3) ఎన్.డి.పట్నాయక్ 4) బి.ఎన్.కిర్పాల్

73. 2002లో ఆస్కార్ అవార్డు అందుకున్న దర్శకుడు ఎవరు?
1) జిమ్ బ్రాడ్‌బెంట్ 2) డెన్జల్ వాషింగ్‌టన్ 3) స్టీవెన్ సోడర్‌బర్గ్ 4) రాన్‌హోవర్డ్

74. సాహిత్య అకాడమీ అవార్డును పొందిన 'కాలాన్ని నిద్రపోనివ్వను' కావ్య రచయిత ఎవరు? .
1) సి.నారాయణ రెడ్డి 2) ఆరుద్ర 3) రవ్వ శ్రీహరి 4) ఎన్.గోపి

75. 2002లో పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న మన రాష్ట్రానికి చెందిన ప్రముఖ వైద్యులు ఎవరు?
1) డా.జయరామ్ పింగళి 2) డా.సోమరాజు 3) డా.రాజిరెడ్డి 4) డా.డి.నాగేశ్వర్ రెడ్డి

**76.** రవీంద్రనాథ్ ఠాగూర్ నోబెల్ పురస్కారాన్ని ఏ సంవత్సరంలో పొందారు?

1) 1915 2) 1913 3) 1916 4) 1914

**77.** భారతదేశ ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ ఎవరు?

1) మాధవేంద్ర సింగ్ 2) ఎస్.కృష్ణస్వామి 3) ఎ.వై.టిప్‌నిస్ 4) ఎస్.పద్మనాభన్

**78.** లోక్‌సభ అధ్యక్షులు మనోహర్ జోషి ఏ నియోజక వర్గం నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు?

1) ముంబయి నార్త్ సెంట్రల్ 2) ముంబయి నార్త్ వెస్ట్

3) ముంబయి సౌత్ సెంట్రల్ 4) ముంబయి నార్త్ ఈస్ట్

**79.** 'ప్లే గ్రౌండ్ ఆఫ్ యూరప్'గా ఏ దేశాన్ని పిలుస్తారు?

1) స్వీడన్ 2) ఇటలీ 3) స్విట్జర్లాండ్ 4) యుగోస్లేవియా

**80.** కిందివారిలో కేంద్ర న్యాయ శాఖామాత్యులు ఎవరు?

1) జగ్‌మోహన్ 2) అజిత్ సింగ్ 3) అరుణ్‌జైట్లీ 4) అనంత్ కుమార్

## PART – D

## GENERAL SCIENCE METHODOLOGY

**81.** 'గాలి పీడనం' అనే పాఠ్యాంశాన్ని బోధించడానికి ఉపయోగపడే ప్రాథమిక విజ్ఞాన శాస్త్ర పేటికలోని పరికరం ఏది?

1) సిరంజి 2) కప్పీ 3) కిరోసిన్ బర్నర్ 4) స్ప్రింగ్ త్రాసు

**82.** కింద ఇచ్చిన ప్రశ్న ఏ రకానికి చెందింది?

వరి : ఏకవార్షికం : : చింత :

1) ఏకాంతర సమాధాన ప్రశ్న 2) సాదృశ్య ప్రశ్న 3) బహుళైచ్ఛిక ప్రశ్న 4) వర్గీకరణ ప్రశ్న

**83.** ఒక విద్యార్థి రాసిన సమాధాన పత్రాన్ని నలుగురు ఉపాధ్యాయులు దిద్దినప్పటికీ ఆ విద్యార్థికి 60 మార్కులే వచ్చాయి. ఇలా జరిగితే విద్యార్థికి ఇచ్చిన ప్రశ్న పత్రానికి ఉన్న విశిష్ట లక్షణం -

1) ఆచరణాత్మకత 2) సప్రమాణత 3) విశ్వసనీయత 4) లక్ష్యాత్మకత

**84.** 'మెలాథియాన్' అనే రసాయనిక పదార్థం (విష పదార్థం) ఉన్న డబ్బాను ఉపకరణంగా చూపి విద్యార్థులకు సోదాహరణంగా చెప్పగల అంశం ఏది?

1) గుల్మ నాశకం 2) నెమటోసైడ్ 3) కీటక నాశకం 4) శిలీంధ్ర నాశకం

**85.** కింద ఇచ్చిన బహుళైచ్ఛిక ప్రశ్నలోని లోపం.

మానవుడి శరీరం లోపల పంపులా పని చేసే భాగం ఏది?

ఎ) కాలు బి) చెవి సి) గుండె డి) ముక్కు

1) వికల్పాలు (Distracters) విద్యార్థిని ఆలోచింపచేసేవిగా లేవు.

2) సమస్యా భాగం (Stem) చాలా చిన్నదిగా ఉంది.

3) వికల్పాలు తక్కువ సంఖ్యలో ఉన్నాయి.

4) సమస్యాభాగంలో క్లిష్టమైన పదాలు ఉన్నాయి.

**86.** ప్రతిరోజూ జరిగే బోధనాభ్యసన ప్రక్రియలో విద్యార్థులు ఎంత మేరకు పాఠ్య విషయాలను నేర్చుకున్నారో తెలుసుకునేందుకు మాత్రమే ఉపాధ్యాయుడు చేసే మూల్యాంకనం-

1) సంకలన మూల్యాంకనం 2) లోప నిర్ధారణ మూల్యాంకనం

3) సమగ్ర మూల్యాంకనం 4) రూపణ మూల్యాంకనం

**87.** పటంలో చూపిన కృత్యం ద్వారా విద్యార్థులు నేర్చుకునే భావన.




1) గాలికి పీడనం ఉంటుంది

2) గాలికి బరువు ఉంటుంది

3) గాలి మన చుట్టూ ఆవరించి ఉంది

4) గాలిలో అనేక వాయువులు ఉంటాయి

88. కిందివాటిలో 'చేప శ్వాసక్రియ' అనే పాఠ్యాంశాన్ని బోధించడానికి ఉపయోగపడే బోధనోపకరణం ఏది?
1) టెర్రేరియం 2) ఎక్వేరియం 3) హెర్బేరియం 4) వివేరియం

89. క్షేత్ర పర్యటన ద్వారా అర్థవంతంగా బోధించే పాఠ్యాంశం-
1) పంటలు – చీడలు, తెగుళ్లు 2) రక్తం – నిర్మాణం
3) జీర్ణక్రియ 4) రసాయనిక సమీకరణాలు

90. 'విద్యార్థుల్లోని వైయక్తిక భేదాలను దృష్టిలోకి తీసుకోదు' అనే పరిమితి (limitation)ఉన్న బోధనా పద్ధతి-
1) ఉపన్యాస పద్ధతి 2) ప్రకల్పనా పద్ధతి 3) నియోజన పద్ధతి 4) అన్వేషణా పద్ధతి

91. 'పాఠ్య ప్రణాళికను విద్యార్థుల అవసరాలకు తగినట్లుగా రూపొందించుకునే స్వేచ్ఛ పాఠశాలలకు ఉండాలి' అని చెప్పినవారెవరు?
1) పటేల్ కమిటీ 2) సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్
3) తారాదేవి రిపోర్టు 4) కొఠారి కమిషన్

92. 'పరికల్పనను ప్రతిపాదించడం' ఒక సోపానంగా ఉండే పద్ధతి-
1) చర్చా పద్ధతి 2) ప్రకల్పనా పద్ధతి 3) శాస్త్రీయ పద్ధతి 4) అన్వేషణా పద్ధతి

**(93 – 132): Educational Psychology Questions**

## PART – F

## SOCIAL STUDIES METHODOLOGY

133. 'కనీస అభ్యసన' అంటే ప్రధాన అభ్యసనాంశాల్లో కనీసం-
1) 70 శాతం సాధించడం 2) 35 శాతం సాధించడం
3) 80 శాతం సాధించడం 4) 50 శాతం సాధించడం

134. మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుల ప్రకారం 'చూడటం' ద్వారా జరిగే అభ్యసన శాతం-
1) 3.5 2) 83 3) 1.0 4) 11

135. 'సారనాథ్ స్థూపం' నిర్మించింది ఎవరు? అనే ప్రశ్న ఏ లక్ష్యాన్ని సాధించడానికి నిర్దేశించడమైంది?
1) జ్ఞానం 2) నైపుణ్యం 3) అవగాహన 4) వినియోగం

136. ఎడ్గార్‌డేల్ ప్రతిపాదించిన 'అనుభవశంఖం'లో అయిదో అనుభవం ఏది?
1) క్షేత్ర ప్రర్యటనలు
2) ప్రదర్శనలు
3) కృత్రిమ అనుభవాలు
4) శబ్ద ప్రతీకలు



137. కొండలను సూచించడానికి మ్యాప్‌లో ఏ రంగును ఉపయోగిస్తారు?
1) గోధుమ రంగు 2) ఆకుపచ్చ రంగు 3) నీలి రంగు 4) బూడిద రంగు

138. ప్రాథమిక స్థాయిలో 'దిక్కులు' అనే పాఠాన్ని బోధించడానికి అనువైన కృత్యం ఏది?
1) ఉపన్యాసం ద్వారా బోధించడం 2) పరిసరాల ద్వారా బోధించడం
3) మూలాధారాల ద్వారా బోధించడం 4) ప్రశ్నోత్తర పద్ధతి ద్వారా బోధించడం

139. 'విద్యార్థి ప్రజాస్వామ్యం పట్ల గౌరవం పెంపొందించుకుంటాడు' అనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి చెందింది?
1) వైఖరి 2) అవగాహన 3) అభిరుచి 4) వినియోగం

140. చరిత్రను యుగాలవారీగా బోధించడానికి తోడ్పడే ఉపగమం ఏది?
1) ఏకకేంద్ర ఉపగమం 2) అంశ ఉపగమం 3) ఉదావర్త ఉపగమం 4) కాలక్రమ ఉపగమం

**141.** పరిసరాల విజ్ఞానం – Iలోని 'చారిత్రక కట్టడాలు' అనే పాఠంలో ఇమిడి ఉన్న మౌలిక అంశం ఏది?
1) సమానత్వం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం
2) రాజ్యాంగ హక్కులు
3) భారతీయ సంస్కృతి, సాంప్రదాయం
4) స్త్రీ పురుష సమానత్వం

**142.** 'పోల్చదగిన విద్యా ప్రమాణాలను' సాధించడంకోసం 1986 జాతీయ విద్యా విధానంలో చేర్చిన అంశం ఏది?
1) సార్వత్రిక ప్రాథమిక విద్య
2) కనీస అభ్యసన స్థాయిలు
3) జాతీయ విద్యా ప్రణాళికా చట్రం
4) మౌలిక విద్య

**143.** 'విద్యా ప్రణాళిక' అంటే ఏమిటి?
1) విద్యార్థులకు పాఠశాల ఏర్పాటు చేసే అనుభవాల సాకల్యం
2) ఒక సబ్జెక్టులో తయారుచేసే ప్రణాళిక
3) ఉపాధ్యాయుడు తరగతిలో బోధించడానికి ఏర్పాటు చేసుకున్న ప్రణాళిక
4) పాఠశాల తన అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేసే సాంవత్సరిక ప్రణాళిక

**144.** 'చరిత్ర, భూగోళం, అర్థశాస్త్రం, పౌరసత్వం మొదలైనవి సాంప్రదాయకంగా తెలిపే శాస్త్రమే సాంఘిక శాస్త్రం' అని నిర్వచించినవారు-
1) సెకండరీ విద్యా కమిషన్
2) వెస్లీ & రాన్‌స్కీ
3) కొఠారీ కమిషన్
4) వెస్లీ & ఆడమ్స్

## PART – G

## SOCIAL STUDIES CONTENT

**145.** పంచ పాండవ రథాలు ఉండే స్థలం-
1) రాజమహేంద్రవరం
2) బాదామి
3) మహాబలిపురం
4) కంచి

**146.** భారతీయ సంస్కృతికి బౌద్ధమత కానుక-
1) అజంతా చిత్రాలు
2) తాజ్‌మహల్
3) శ్రావణబెల్గొలలోని కళాఖండం
4) కుతుబ్‌మినార్

**147.** కింది పటంలో గుర్తించిన నది-
1) మహానది
2) నర్మద
3) గోదావరి
4) తపతి



**148.** కింది దేశాల్లో భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లేని దేశం ఏది?
1) ఇండియా
2) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
3) చైనా
4) బ్రిటన్

**149.** కందుకూరి వీరేశలింగం స్థాపించిన పత్రిక-
1) ఆంధ్ర పత్రిక
2) వివేకవర్ధిని
3) ఆంధ్రప్రభ
4) కృష్ణా పత్రిక

**150.** పెన్నా నది ఆంధ్రప్రదేశ్‌లో ఏయే జిల్లాల ద్వారా ప్రవహిస్తుంది?
1) అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్
2) అనంతపురం, కడప, చిత్తూరు
3) అనంతపురం, కర్నూలు, నెల్లూరు
4) అనంతపురం, కడప, నెల్లూరు

**151.** భారతదేశ నదీజలాల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎంత శాతం నదీజలాలు ప్రవహిస్తున్నాయి?
1) 10
2) 25
3) 15
4) 20

**152.** కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖను ఎప్పుడు ఏర్పాటుచేశారు?
1) 1972
2) 1950
3) 1952
4) 1985

**153.** పార్లమెంటు అంటే-
1) రాష్ట్రపతి, లోక్‌సభ, రాజ్యసభ
2) లోక్‌సభ, రాజ్యసభ, ప్రధానమంత్రి
3) రాష్ట్రపతి, రాజ్యసభ, స్పీకరు
4) రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ

**154.** కింది చిత్రంలో ఉన్న కట్టడం ఏ రాజుల కాలానికి సంబంధించింది?



1) పాండ్యులు
2) కాకతీయులు
3) రాష్ట్రకూటులు
4) హోయసాలులు

**155.** అమెజాన్ నది ఏ ఖండంలో ప్రవహిస్తుంది?

1) ఆసియా 2) ఆస్ట్రేలియా 3) ఆఫ్రికా 4) దక్షిణ అమెరికా

**156.** కింది ఆసియాఖండం పటంలో సూచించింది-



1) శీతోష్ణస్థితి
2) భౌతిక స్వరూపం
3) అడవులు
4) జనసాంద్రత

**157.** భూమిపై ఉండే జీవరాశులు ఏ వాతావరణంలో ఉంటాయి?

1) ఐనో ఆవరణం 2) ట్రోపో ఆవరణం 3) శూన్య ఆవరణం 4) స్ట్రాటో ఆవరణం

**158.** బృహదీశ్వరాలయాన్ని ఎవరు నిర్మించారు?

1) వేంగీ చాళుక్యులు 2) కాకతీయులు 3) పాండ్యులు 4) చోళులు

**159.** సింధు నాగరికత కాలం-

1) క్రీ.పూ. 2300 – 1760 2) క్రీ.పూ. 2300 – 1750 3) క్రీ.పూ. 2300 – 1758 4) క్రీ.పూ. 2300 – 1756

**160.** 'గ్రామాల్లో నివసించే జనం ఎక్కువ విలువైన ఆస్తి' అని విశ్వసించినవారు ఎవరు?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) సర్దార్ వల్లభాయ్ పటేల్ 3) ఇందిరాగాంధీ 4) సుభాష్‌చంద్ర బోస్

**161.** 'స్థూల అర్థశాస్త్రం' దేనికి ప్రాధాన్యం ఇస్తుంది?

1) లాభనష్టాలు 2) జాతీయాదాయం 3) వినియోగదారుల తృప్తి 4) ధరల సిద్ధాంతం

**162.** 'మాళవికాగ్నిమిత్రం' రచించినవారు ఎవరు?

1) హర్షుడు 2) హాలుడు 3) కాళిదాసు 4) గుణాఢ్యుడు

**163.** 'త్రిపీఠకాలు' అనేవి-

1) హిందువుల పవిత్ర గ్రంథాలు 2) జైనుల పవిత్ర గ్రంథాలు
3) క్రైస్తవుల పవిత్ర గ్రంథాలు 4) బౌద్ధుల పవిత్ర గ్రంథాలు

**164.** కిందివాటిలో లిబియా రాజధాని ఏది?

1) డాకర్ 2) ట్రిపోలీ 3) లుసాకా 4) కైరో

**165.** బొలీవియా పీఠభూమి ఏ ఖండం ఉంది?

1) ఆసియా 2) దక్షిణ అమెరికా 3) ఆఫ్రికా 4) ఉత్తర అమెరికా

**166.** 'మార్టిన్ లూథర్ కింగ్' నోబెల్ శాంతి బహుమతిని ఎప్పుడు పొందారు?

1) 1964 2) 1965 3) 1963 4) 1966

**167.** 'భారతదేశ అన్వేషణ' అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) రాజా రామమోహన రాయ్
3) టంగుటూరి ప్రకాశం 4) కందుకూరి వీరేశలింగం

**168.** 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా ఎవరిని నియమించారు?

1) బాలగంగాధర్ తిలక్ 2) సరోజినీ నాయుడు
3) దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ 4) సర్దార్ వల్లభాయ్ పటేల్

**169.** ఐక్యరాజ్య సమితి 'విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ' ఎప్పుడు ఆవిర్భవించింది?

1) 1947 2) 1945 3) 1948 4) 1946

**170.** 'జాయిన్ ఇండియా' అనే ఉద్యమంలో పాల్గొని చాలా సార్లు జైలుకు వెళ్లినవారు-

1) టంగుటూరి ప్రకాశం 2) మాడపాటి హనుమంతరావు

3) బూర్గుల రామక్రిష్ణా రావు 4) దుగ్గిరాల గోపాలక్రిష్ణయ్య

**171.** భారతదేశంలో బ్రిటిష్ రాజ్య స్థాపకుడు ఎవరు?

1) విలియం బెంటింక్ 2) రాబర్ట్‌క్లైవ్ 3) డల్హౌసీ 4) వారన్ హేస్టింగ్స్

**172.** గురు గ్రహానికి ఎన్ని ఉపగ్రహాలు ఉంటాయి?

1) 16 2) 2 3) 21 4) 1

## PART – H

## MATHEMATICS CONTENT

**173.** ఒక కమ్మీ రేఖా చిత్రాన్ని 1 సెం.మీ. = 5 ప్రమాణాలు స్కేలుగా తీసుకున్నారు. ఈ రేఖా చిత్రంలో 52 ప్రమాణాలు ఉండే రాశిని సూచించే కమ్మీ పొడవు ఎంత?

1) 2.6 సెం.మీ. 2) 10.4 సెం.మీ. 3) 0.52 సెం.మీ. 4) 5.2 సెం.మీ.

**174.** ఒక సెక్టారు వైశాల్యం 924 చ.సెం.మీ. దాని వ్యాసార్ధం 42 సెం.మీ. అయితే దాని చుట్టుకొలత ఎంత?

1) 256 సెం.మీ. 2) 128 సెం.మీ. 3) 216 సెం.మీ. 4) 206 సెం.మీ.

**175.** ఒక వృత్త పరిధి = c యూనిట్లు అయితే దాని వైశాల్యం ఎంత? (చదరపు యూనిట్లలో)

1) $\frac{c}{4\pi}$ 2) $\frac{c^2}{2\pi}$ 3) $\frac{\pi c}{4}$ 4) $\frac{c^2}{4\pi}$

**176.** ఒక ఘనం సంపూర్ణ తల వైశాల్యం 3750 చ.మీ. అయితే దాని అంచు పొడవు ఎంత?

1) 40 మీటర్లు 2) 925 మీటర్లు 3) 50 మీటర్లు 4) 25 మీటర్లు

**177.** $\frac{3x-1}{5} - \frac{1+x}{2} = 3 - \frac{x-1}{2}$ అయితే x విలువ ఎంత?

1) 16 2) 7 3) 8 4) 9

**178.** a, bలు రెండు సంఖ్యలు, a = b అయితే b = a అనే ధర్మం-

1) సౌష్టవ ధర్మం 2) పరావర్తన ధర్మం 3) సహచర ధర్మం 4) సంక్రమణ ధర్మం

**179.** అర్ధచంద్రాకారంలో ఉన్న కిటికీ చుట్టుకొలత 2.4 మీటర్లు అయితే దాని వ్యాసార్ధం ఎంత?

1) $\frac{7}{15}$ మీటర్లు 2) $\frac{42}{55}$ మీటర్లు 3) $\frac{15}{7}$ మీటర్లు 4) $\frac{14}{15}$ మీటర్లు

**180.** $\left(a^{2n} - b^{2n}\right)$ యొక్క కారణ రాశులు-

1) $(a + b)^n (a - b)^n$ 2) $\left(a^2 - b^2\right)^n$

3) $\left(a^2 + b^2\right)\left(a^2 - b^2\right)$ 4) $\left(a^n + b^n\right)\left(a^n - b^n\right)$

**181.** $5^x = 1000$ అయితే $5^{x-2}$ విలువ ఎంత?

1) 975 2) 40 3) 4 4) 25000

**182.** 0.145 ను $\frac{p}{q}$ రూపంలో రాస్తే దాని విలువ ఎంత?

1) $\frac{8}{9}$ 2) $\frac{141}{99}$ 3) $\frac{145}{99}$ 4) $\frac{8}{55}$

**183.** రెండు కోణాల కొలతల మొత్తం 90° అయితే వాటిని ఏమంటారు?

1) సరళ కోణాలు 2) సంపూరక కోణాలు 3) ఆసన్న కోణాలు 4) పూరక కోణాలు

**184.** ఒక సంఖ్యకు దానిలోని $\frac{3}{4}$ వంతు సంఖ్యను కలుపగా ఫలితం 21కి సమానం. అయితే ఆ సంఖ్య ఎంత?

1) 12 2) $\frac{93}{4}$ 3) 14 4) 81

**185.** 5x – 2y + z అనే సమాసం x – y – z కంటే ఎంత తక్కువ?

1) 6x – 3y 2) 4x – y + 2z 3) –4x + 2y + 2z 4) –4x + y – 2z

**186.** రూ. 600పై సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున $2\frac{1}{4}$ సంవత్సరాల్లో బారువడ్డీ ప్రకారం అయ్యే మొత్తం ఎంత?

1) రూ. 750.50 2) రూ. 753.50 3) రూ. 745.50 4) రూ. 748.50

**187.** 16, 4ల అనుపాత మధ్యమం ఎంత?

1) 64 2) 10 3) 136 4) 8

**188.** $\frac{25}{4}$, $\frac{5}{7}$ గుణకార విలోమాల లబ్ధం ఎంత?

1) $\frac{28}{125}$ 2) $\frac{5}{2}$ 3) $\frac{2}{5}$ 4) $\frac{125}{98}$

**189.** రెండు పూర్ణ సంఖ్యల మొత్తం –300. అందులో ఒకటి 60 అయితే రెండోది ఎంత?

1) –360 2) –240 3) –5 4) 240

**190.** మూడు గ్రహాలు సూర్యుడి చుట్టూ 200, 250, 300 రోజుల్లో తమ తమ వలయాల్లో ఒకసారి తిరిగి వస్తాయి. అవి ఉన్న స్థానానికి తిరిగి రావడానికి ఎన్ని రోజులు పడుతుంది?

1) 3200 రోజులు 2) 3600 రోజులు 3) 3500 రోజులు 4) 3000 రోజులు

**191.** కిందివాటిలో గురు కోణం-

1)  2)  3)  4) 

**192.** ఒక దీర్ఘ చతురస్రాకారం పొడవు 35 సెం.మీ., వెడల్పు 25 సెం.మీ. దీని చుట్టుకొలతతో సమాన చుట్టుకొలత ఉన్న చతురస్రం ఉంటే ఆ రెండింటి వైశాల్యాల నిష్పత్తి ఎంత?

1) 30 : 35 2) 35 : 36 3) 35 : 30 4) 36 : 35

**193.** ఒక ఉద్యోగి తన నెల జీతంలో 33% ఆదా చేశాడు. అతడి జీతం రూ. 3000 అయితే ఆ నెలలో అతడి ఖర్చు ఎంత?

1) రూ. 2000 2) రూ. 1800 3) రూ. 1500 4) రూ. 1000

**194.** ఒక గ్రోసు పెన్సిళ్ల ఖరీదు రూ. 54 అయితే 8 డజన్ల పెన్సిళ్ల ఖరీదు ఎంత?

1) రూ. 90 2) రూ. 30 3) రూ. 45 4) రూ. 36

**195.** ఒక రైలు 3 గంటల్లో 91 కి.మీ., 2 గంటల్లో 74 కి.మీ. దూరం వెళ్లింది. అయితే ఆ రైలు సరాసరిన గంటకు వెళ్లిన దూరం ఎంత?

1) 64 కి.మీ. 2) 30 కి.మీ. 3) 25.5 కి.మీ. 4) 33 కి.మీ.

**196.** 45.456 విస్తరణ రూపం-

1) $45 + \frac{4}{10} + \frac{5}{100} + \frac{6}{1000}$ 2) $45 + \frac{4}{1000} + \frac{5}{100} + \frac{6}{10}$

3) $45 + \frac{4}{100} + \frac{5}{1000} + \frac{6}{10000}$ 4) $45 + \frac{4}{100} + \frac{5}{1000} + \frac{6}{10}$

www.eenadupratibha.net

**197.** ఒక ప్రదేశంలో $1\frac{1}{2}$ లీటర్లు పట్టే ఒక పాత్ర, 30 లీటర్లు పట్టే ఒక డ్రమ్ ఉన్నాయి. డ్రమ్ నిండటానికి పాత్రతో నీటిని ఎన్నిసార్లు పోయాలి?

1) 10 సార్లు 2) 45 సార్లు 3) 30 సార్లు 4) 20 సార్లు

**198.** ఒక్కో వరుసలో 12 లేదా 16 లేదా 18 మంది విద్యార్థులను నిలబెట్టడానికి వీలయ్యే కనిష్ఠ విద్యార్థుల సంఖ్య-

1) 144 2) 288 3) 216 4) 432

**199.** 20 లోపు ఉండే ప్రధాన సంఖ్యలు-

1) 11 2) 8 3) 13 4) 9

**200.** 900 సంఖ్యకు సమానమయ్యే రోమన్ సంఖ్య ఎంత?

1) XC 2) MC 3) ID 4) CM

**ANSWERS**

1-4; 2-4; 3-1; 4-2; 5-4; 6-3; 7-1; 8-4; 9-1; 10-1; 11-4; 12-4; 13-4; 14-4; 15-4; 16-4; 17-4; 18-2; 19-2; 20-1; 21-4; 22-1; 23-4; 24-1; 25-4; 26-4; 27-1; 28-2; 29-2; 30-1; 31-2; 32-2; 33-3; 34-1; 35-1; 36-2; 37-4; 38-2; 39-4; 40-1; 41-3; 42-1; 43-2; 44-1; 45-1; 46-4; 47-2; 48-3; 49-3; 50-2; 51-1; 52-2; 53-4; 54-4; 55-3; 56-1; 57-3; 58-1; 59-2; 60-2; 61-2; 62-4; 63-1; 64-3; 65-3; 66-1; 67-3; 68-4; 69-4; 70-4; 71-1; 72-2; 73-4; 74-4; 75-4; 76-2; 77-2; 78-1; 79-3; 80-3; 81-1; 82-1; 83-4; 84-3; 85-1; 86-4; 87-3; 88-2; 89-1; 90-1; 91-4; 92-3;

**(93-132 NIL)** 133-3; 134-2; 135-1; 136-1; 137-1; 138-2; 139-1; 140-4; 141-3; 142-2; 143-1; 144-1; 145-3; 146-1; 147-2; 148-1; 149-2; 150-4; 151-3; 152-4; 153-1; 154-2; 155-4; 156-1; 157-2; 158-4; 159-2; 160-1; 161-2; 162-3; 163-4; 164-2; 165-2; 166-1; 167-1; 168-2; 169-4; 170-3; 171-2; 172-1; 173-2; 174-2; 175-4; 176-4; 177-2; 178-1; 179-1; 180-4; 181-2; 182-4; 183-4; 184-1; 185-4; 186-4; 187-4; 188-1; 189-1; 190-4; 191-1; 192-2; 193-1; 194-4; 195-4; 196-1; 197-4; 198-1; 199-2; 200-4.

www.eenadupratibha.net